క్లుప్తంగా

దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేదం చక్కని పరిష్కారం


రోగులకు సేవలందిస్తున్న ఆయుష్ డాక్టర్ హేమాక్షి

సీతానగరం: ఆయుర్వేద మందులతో ఎటువంటి సైడ్ఎఫెక్ట్స్ లేని సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని బూర్జ ఆయుర్వేద ఆస్పత్రి వైద్యాధికారి టి.హేమాక్షి అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం ఆయుర్వేదాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. మండలంలోని కొత్తబూర్జ రామమందిరం ఆవరణలో బుధవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలతో పాటు కీళ్లవాతం, కఫం, జీర్ణకోశ, చర్మవ్యాధులతో ఇబ్బందులు పడుతున్న వారికి వైద్యపరీక్షలు చేసి మందులు అందజేశారు. ఆయుర్వేద మందులను ప్రతి ఒక్కరూ వాడవచ్చని, వీటి వినియోగంతో దీర్ఘకాల వ్యాధుల నుంచి శాశ్వత ఉపశమనం లభిస్తుందన్నారు. వడదెబ్బకు గురికాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆయుష్ సిబ్బంది పద్మ, నాగార్జున, రూప, ఉపాధ్యాయుడు వై.జోగినాయుడు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద జాగ్రత్తలు తప్పనిసరి


మాట్లాడుతున్న ఏపీఓ భాను

సీతానగరం: మండలంలో ఉష్ణోగ్రతలు పెరడం వలన ఉపాధి పనుల్లో పాల్గొనే వేతనదారులు వడదెబ్బకు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలుతీసు కోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ భాను సూచించారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఎండలు పెరగడం వలన వేతనదారులు వడదెబ్బకు గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వాతావరణ శాఖ అధికారుల సూచనల మేరకు ముందు జాగ్రత్త చర్యలపై వేతనదారులకు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం సమయాల్లో ఉపాధి పనులు చేయించాలని, పని ప్రదేశంలో తాగునీరు, నీడ సౌకర్యం ఉండేలా చూడాలన్నారు.

నేటి నుంచి నామినేషన్ల స్వీకరణ


పార్వతీపురం: పార్వతీపురం అసెంబ్లీ నియోజకవర్గానికి(ఎస్సీ) సంబంధించి గురువారం నుంచి పార్వతీపురం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో నామినేషన్లు స్వీకరించనున్నట్లు ఆర్డీఓ, రిటర్నింగ్ అధికారి కె.హేమలత బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 18న ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుందని, ఈ నెల 25వరకు సెలవు రోజులు మినహా ప్రతీరోజు ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. 26న నామినేషన్లు పరిశీలన, ఉపసంహరణకు 29 వరకు గడువు ఉందన్నారు. మే 13న పోలింగ్ జరుగుతుందని తెలిపారు.

ఆశాజనకంగా నువ్వుసాగు


అంకలాంలో నువ్వుచేను కోస్తున్న రైతులు

సీతానగరం: రబీలో మండల రైతులు నువ్వు పంట సాగుపై ఆసక్తి చూపారు. ప్రస్తుతం పంట పక్వదశకు చేరుకోవడంతో కూడిక పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. మండలంలో ఖరీఫ్ వరి కోతల అనంతరం సుమారు 350 హెక్టార్ల విస్తీర్ణంలో నువ్వు పంట సాగు చేసినట్లు ఏఓ ఎస్.అవినాష్ తెలిపారు. అంకలాం, కృష్ణారాయపురం, బూర్జ బుడ్డిపేట, కొత్తవలస, గెడ్డలుప్పి, రామవరం, ఆర్.వెంకంపేట, బీకే పురం, చినబోగిలి గ్రామాల్లో నువ్వు పంట సాగులో ఉంది. సకాలంలో నీటి తడులు అందించడంతో ఈ ఏడాది పంటదిగుబడి ఆశాజనకంగా ఉందని రైతులు అంటున్నారు. పంట కోత పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు.

అర్చక కుటుంబానికి ఆర్థిక సాయం


ధనలక్ష్మికి ఆర్థిక సాయం అందజేస్తున్న సంఘ నాయకులు

భామిని: మండలంలోని బాలేరుకు చెందిన అర్చకుడు దేవల్ల డజనేశ్వరరావు కుమార్తె ధనలక్ష్మి వివాహ సహాయార్థం బుధవారం జిల్లా ఐక్య జంగం సంఘం ఆధ్వర్యంలో రూ.37 వేలు ఆర్థిక సహాయం అందించారు. జిల్లా సంఘం కార్యదర్శి మీగడ సంతోష్, మండల శాఖ అధ్యక్ష, కోశాధికారులు అప్పన్న, విడియాల మన్మధరావుల ఆధ్వర్యంలో సాయం మొత్తాన్ని అందజేశారు.

కొత్తవలసకు కొత్తరూపు

- పంచాయతీలో మౌలిక వసతుల కల్పన
- ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు
- సుమారు రూ.80 లక్షలతో అభివృద్ధి పనులు


కొత్తవలసలో వేసిన సీసీరోడ్డు

సాలూరు రూరల్: మండలంలోని కొత్తవలస పంచాయతీలో సంక్షేమం, అభివృద్ధి జోడుగుర్రాలు వలె పరుగులు తీస్తున్నాయి. పంచాయతీ పరిధిలోని అర్హులైన 5,765 మంది లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాల కింద రూ.11,14,29,136 నగదు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమయ్యాయి. అలాగే కొత్తవలస గ్రామంలో రూ.39 లక్షలతో గ్రామా సచివాలయం, రూ.19 లక్షలతో రైతుభరోసా కేంద్రం, రూ.17 లక్షలతో హెల్త్ వెల్‌నెస్ కేంద్రాన్ని నిర్మించారు. గ్రామ వలంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను లబ్ధిదారుల ఇంటి వద్దకే చేరవేయడంతో ప్రతి ఒక్కరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రేషన్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, అడంగల్, 1-బీ, ఇతర ఏ ధ్రువపత్రం కావాలన్నా గ్రామ సచివాలయానికి వెళ్లి తీసుకుంటున్నారు. రైతులకు కావాల్సిన అన్ని సేవలు రైతు భరోసా కేంద్రంలో అందుతున్నాయి. ప్రజలకు ఇంటి వద్దే వైద్య సేవలు అందుతున్నాయి. గత టీడీపీ ప్రభుత్వంలో పథకాలు కావాలన్నా.. ధ్రువపత్రాల కోసం, వైద్యం కోసం మండల కేంద్రానికో, జిల్లా కేంద్రానికో వెళ్లాల్సి వచ్చేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఇంటి వద్దకే అన్ని సేవలు అందుతున్నాయని ప్రజలు గుర్తుచేసుకుంటున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కళ్లముందే స్పష్టంగా కనిపిస్తోందని అంటున్నారు.

5 ఏళ్లలో ప్రతి ఇంటా సంక్షేమం



జగనన్న ముఖ్యమంత్రి అయిన నాటినుంచి సంక్షేమ పథకాలు ఇంటికి వచ్చి అందిస్తున్నారు. ఇలాంటి రోజులు వస్తాయని ఎప్పుడూ అనుకోలేదు. ఏ అవసరమైన మా గ్రామంలోనే ఆఫీసులు ఉన్నాయి. అలాగే వలంటీర్లు ఉన్నారు. వారికి చెపితే వారే పనులు చేసి పెడుతున్నారు. మా పాపకి అమ్మ ఒడి అందుతోంది. ఇలాంటి నాయకుడు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి. మాకు మంచి చేసిన జగనన్నకే మా మద్దతు.

– చుక్క సోమమ్మ, కొత్తవలస గ్రామం

పేదలను ఆదుకున్న మహరాజు జగన్



పేద ప్రజలకు అండగా ఉంటూ ఏ కష్టం వచ్చిన ఆదుకోవడానికి అధికారులనే ఇంటి ముంగిటకు పంపిస్తున్నారు. అంతేకాకుండా ఎన్నికలలో కనిపించే నాయకులు మళ్లీ ఎప్పుడో కనిపించేవారు. కాని ఈ 5ఏళ్లలో చాలాసార్లు మా గ్రామానికి ఎమ్మెల్యే వచ్చారు. ఈ మధ్యనే వచ్చి గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నాకు పింఛన్ వస్తోంది. వలంటీర్ ఇంటికి తెచ్చి ఇచ్చేవారు. జగనన్న పాలన బాగుంది.

– కె.గౌరమ్మ, కొత్తవలస గ్రామం


రైతుభరోసా కేంద్రం


గ్రామ సచివాలయం


వెల్‌నెస్ సెంటర్

పేదల ప్రభుత్వానికి మద్దతివ్వండి


పణుకువలసలో ఇంటింటా ప్రచారం చేస్తున్న జడ్పీటీసీ రవికుమార్, నాయకులు

బలిజిపేట: పేదల ప్రభుత్వానికి, పేదల తరఫున వత్తాసు పలికే సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా నిలిచి రానున్న ఎన్నికలలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని జడ్పీటీసీ ఎ.రవికుమార్ కోరారు. మిర్తివలసలో బుధవారం ఇంటింట ప్రచారం నిర్వహించారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని, ప్రతీ పేదవాడికి మేలు జరిగిందన్నారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వాల పాలనకు, ఈ ప్రభుత్వ పాలనకు తేడాను గమనించాలని ప్రజలను కోరారు. గతంలో జన్మభూమి కమిటీల సిఫార్సుల మేరకు పథకాలు మంజూరు చేసేవారని, ప్రతీ పనికి డబ్బులు వసూలు చేసేవారని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో ఎలాంటి సిఫార్సులు లేకుండా సంక్షేమ పథకాలు అందించడంతో పాటు నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోనే నగదు జమ అవుతోందన్నారు. పేదల ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పి.మురళీకృష్ణ, జడ్పీటీసీ ఎ.రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు సాయిరాం, మండల వ్యవసాయ సలహా సంఘం అధ్యక్షుడు గంగయ్య, ఎంపీటీసీ శారద, జి.సత్యారావు, వి.బాలాజీ, చిన్నికృష్ణ, ఏసేబు, సర్పంచ్ ఆర్.శ్రీనివాసరావు, సుందరరావు, పి.నారాయణరావు, పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు దుర్గేశ్వరి, బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, జేసీఎస్ కన్వీనర్ శ్రీరాములునాయుడు, బి.కృష్ణ, టి.ప్రసాదరావు, సన్నిబాబు, రమణ, తదితరులు పాల్గొన్నారు.

రూ.4 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణం

సాలూరు రూరల్:

మండలంలోని వెలగవలస గ్రామంలో రూ.4 లక్షలతో సీసీరోడ్డు నిర్మించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా డిప్యూటీ సీఎం రాజన్నదొర గ్రామంలో పర్యటించిన సమయంలో గ్రామస్తులు సమస్యను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ఆయన వెంటనే స్పందించి రూ.4 లక్షలు నిధులు మంజూరు చేయించారు. ఆ నిధులతో గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల నుంచి 90 మీటర్ల మేర సీసీరోడ్డు నిర్మించారు. సీసీరోడ్డు నిర్మాణంతో గ్రామంలో మురుగునీటి సమస్యకు మోక్షం లభించిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.


వెలగవలసలో నిర్మించిన సీసీరోడ్డు

రౌడీ రాజకీయాలకు తెరలేపిన టీడీపీ

- టీడీపీ అభ్యర్థి విజయచంద్ర అరాచకాలపై వైఎస్సార్‌సీపీ నేతల మండిపాటు


మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు మురళీకృష్ణ

బలిజిపేట: పార్వతీపురం టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్ర అరాచకాలతో నియోజకవర్గ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వైఎస్సార్‌సీపీ బలిజిపేట మండల అధ్యక్షుడు పి.మురళీకృష్ణ అన్నారు. బలిజిపేటలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ.. ఈనెల 14న పార్వతీపురంలో ఎమ్మెల్యే జోగారావు ఇంటిపై దాడికి దిగడం, వైఎస్సార్‌సీపీ నాయకులపై అట్రాసిటీ కేసు నమెదు చేయడం వంటి సంఘటనలు ప్రజలను భయకంపితులను చేస్తున్నాయన్నారు. ఈనెల 14న ఎమ్మెల్యే జోగారావు ఇంటివద్ద వలంటీర్లతో సమావేశం ఏర్పాటుచేసినట్టు అపోహపడి ఆరోజు మధ్యాహ్నం టీడీపీ అభ్యర్థి బోనెల విజయచంద్రతో పాటు మరో 10మంది టీడీపీ నాయకులు ఎమ్మెల్యే ఇంటికి వచ్చి వీరంగం సృష్టించారు. ఎమ్మెల్యే ఫిర్యాదుతో పోలీసులు అక్కడకు చేరుకుని ఇరువర్గాలను వారించారు. ఈ నేపథ్యంలో టీడీపీ అభ్యర్థి విజయచంద్ర 9 మంది వైఎస్సార్‌సీపీ నాయకులపై అట్రాసిటీ కేసు పెట్టారు. ఎన్నికల్లో ఓటమి తప్పదనే భయంతోనే ఎమ్మెల్యే ఇంటిపై దాడి, వైఎస్సార్‌సీపీ నాయకులపై అట్రాసిటీ కేసులు నమోదు చేయడం వంటివి చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో నియోజకవర్గంలో ఎన్నడూ లేని విధంగా టీడీపీ నాయకులు రౌడీ రాజకీయాలకు తెరలేపారని, రానున్న ఎన్నికల్లో నియోజకవర్గ ప్రజలు వారికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి రానున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి జోగారావును ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎ.రవికుమార్, బలిజ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసరావు, కె.వెంకటరమణ, ఎ.పోలినాయుడు, కె.గోపినాయుడులు పాల్గొన్నారు.

19న గంగమ్మ ఆలయ ప్రతిష్ట

మక్కువ: మండలంలోని ఎస్.పెద్దవలస గ్రామం సమీపంలో నిర్మించిన గంగమ్మతల్లి అమ్మవారి ఆలయ ప్రతిష్ట ఈనెల 19న నిర్వహించనున్నట్లు గ్రామపెద్దలు బుధవారం తెలిపారు. వేదపండితుల ఆధ్వర్యంలో ఆలయ ప్రతిష్ట కార్యక్రమం, అనంతరం అన్నసమారాదన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొనాలని కోరారు.

వైఎస్సార్‌సీపీతోనే మరింత అభివృద్ధి, సంక్షేమం

- ఎమ్మెల్యే అలజంగి జోగారావు
- ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లకు అభ్యర్థన


పట్టణంలోని 7వ వార్డులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జోగారావు, టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్

పార్వతీపురంటౌన్: సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్దామని వైఎస్సార్‌సీపీ పార్వతీపురం ఎమ్మెల్యే అభ్యర్థి అలజంగి జోగారావు ప్రజలను కోరారు. పట్టణంలోని 7వ వార్డు, మండలంలోని పులిగుమ్మి గ్రామంలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి ఐదేళ్లలో నియోజకవర్గంలో చేసిన అభివృద్ధిని, ప్రజలకు అందించిన సంక్షేమాన్ని వివరించారు. ఈ సందర్భంగా ప్రతీ ఇంటి వద్ద మహిళలు ఆయనకు హారతులు పట్టారు. సంక్షేమ పథకాలతో తామంతా సంతోషంగా ఉన్నామని, మళ్లీ జగనన్న ప్రభుత్వాన్నే తీసుకొస్తామని ఎమ్మెల్యేతో చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 2014లో చంద్రబాబు 600 హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని, వాటిలో ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. తాము ఈ ఐదేళ్లూ నిత్యం ప్రజల మధ్యే ఉంటూ నియోజకవర్గంలోని ప్రతి గడపకూ వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించామన్నారు. తన హయంలో నియోజవర్గం ప్రశాంతంగా ఉందని, ఎటువంటి అవినీతి కార్యక్రమాలకు పాల్పడలేదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు, రోగులకు వలంటీర్లు ప్రతి నెలా ఇంటి వద్దే పింఛన్లు అందించామన్నారు. పేదల సంక్షేమాన్ని చూసి ఓర్వలేని చంద్రబాబు తన అనుచరులతో ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయించి వృద్ధులు, దివ్యాంగులను ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో మీరంతా ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీ టిడ్కో చైర్మన్ జమ్మాన ప్రసన్నకుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు కొండపల్లి బాలకృష్ణ, పార్టీ ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, జేవైఎస్ కన్వీనర్ గొర్లి మాధవరావు, 30 వార్డుల కౌన్సిలర్లు, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మి రమేష్, ఎంపీపీ మజ్జి శోభారాణి, వైస్ ఎంపీపీ సిద్ధా జగన్నాథరావు, బంకురు రవికుమార్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, గృహ సారథులు పాల్గొన్నారు.


పులిగుమ్మిలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే జోగారావు

జై శ్రీరామ్

జై శ్రీరామ్ నామస్మరణతో గ్రామాలు మార్మోగాయి. శ్రీరామ నవమి సందర్భంగా రామమందిరాల్లో బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తారు. అర్చకులు సీతారాములను సుందరంగా అలంకరించారు. అభిజిత్ ముహూర్తంలో వేదపండితులు శ్రీరామచంద్రమూర్తికి, సీతామాతకు శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. కల్యాణోత్సవాన్ని కనులారా తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి. పలుచోట్ల ఆలయాల వద్ద భక్తులకు అన్నప్రసాదాలు పంపిణీ చేశారు.

– సాక్షి నెట్‌వర్క్


సీతానగరం: కృష్ణారాయపురంలో స్వామివారి కల్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులు


పార్వతీపురం టౌన్: పూజలందుకుంటున్న సీతారామస్వామి


సాలూరు: సీతారామ ఆలయంలో పూజలు చేస్తున్న డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర, తదితరులు


సాలూరు: పట్టణంలో సీతారాముల కల్యాణోత్సవం జరిపిస్తున్న అర్చకులు


సాలూరు రూరల్: మామిడిపల్లిల్లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు


బలిజిపేట: వెంగాపురం రామాలయంలో స్వామివారికి కల్యాణం జరిపిస్తున్న అర్చకులు


పార్వతీపురం టౌన్: పట్టణంలోని సీతారామస్వామి ఆలయంలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు


పార్వతీపురం టౌన్: వైకేఎం కాలనీ రామాలయంలో స్వామివారి కల్యాణంలో పాల్గొన్న భక్తులు


మక్కువ: సీతారాముల కల్యాణం జరిపిస్తున్న రంగునాయుడు దంపతులు


సీతానగరం: సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని తిలకిస్తున్న భక్తులు

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన


పార్వతీపురంటౌన్: అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న ఫైర్ స్టేషన్ సిబ్బంది


సాలూరు: డెమో ప్రదర్శనతో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

పార్వతీపురం టౌన్:

అగ్నిప్రమాదాల నివారణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అగ్నిమాపక అధికారి పి.పైడిరాజు అన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా పట్టణంలోని పలు పాఠశాలల్లో బుధవారం అవగాహనా కార్యక్రమాలు నిర్వహించారు. అగ్నిప్రమాదాలకు కారణాలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాలు సంభవించినపుడు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యుత్ ఉపకరణాలు, వంటగ్యాస్ వినియోగంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

సాలూరు: అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన పెంపొందించుకోవాలని అగ్నిమాపక అధికారి సుధాకరరావు అన్నారు. పట్టణంలోని గిరిజన బాలికల వసతి గృహం వద్ద అగ్నిప్రమాదాల నివారణపై బుధవారం అవగాహన కల్పించారు. వంట గ్యాస్, విద్యుత్ ఉపకరణాల వినియోగంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రమాదాలు జరిగినపుడు వాటిని ఎలా అదుపుచేయాలో డెమో ప్రదర్శనతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపకశాఖ సిబ్బంది సింహాచలం, సీతంనాయుడు, సీతారాం తదితరులు పాల్గొన్నారు.

ఐటీడీఏ డిప్యూటీ ఈఓ పోస్టు భర్తీ చేయాలి

సీతంపేట: ఐటీడీఏ డిప్యూటీ ఈఓ పోస్టును భర్తీ చేయాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.రమేష్, ఎస్.మురళీమోహన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. గతంలో పని చేసిన డిప్యూటీ ఈఓ పదవీ విరమణ చేయడంతో పోస్టు ఖాళీ అయిందన్నారు. త్వరగా భర్తీ చేసి ఉపాధ్యాయుల సర్వీసు విషయాలు, పరిపాలన అంశాలకు ఆటంకం కలగకుండా చూడాలని కోరారు.